2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు

క్లుప్తంగా

పౌరహక్కుల దినోత్సవం



దుగ్గొండి : మండలంలోని తొగర్రాయి గ్రామంలో శనివారం సివిల్స్ రైట్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలతో అంటరానితనం వద్దు.. ఐక్యతే ముద్దు అంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసీల్దార్ సంపత్ కుమార్ మాట్లాడారు. గ్రామాలలో అన్నీ కులాల వారు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీలను ఎవరయినా దూషించినా, హింసించినా తమ దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ కాట్ల కోమల, సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఎస్సై నవీన్‌కుమార్, ఏఓ దయాకర్, ఏపీఎం రాజుకుమార్, ఆర్ఐ ఆనంద్‌కుమార్, ఉప సర్పంచ్ తుమ్మలపెల్లి మహేందర్ పాల్గొన్నారు.

డిక్షనరీల పంపిణీ



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారం జెడ్పీ పాఠశాలలో కార్పొరేటర్ సుంకరి మనిషాశివకుమార్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శనివారం వారి అభిమానులు పదో తరగతి విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. వల్లెం శ్రీనివాస్, రాయరాకుల కన్నయ్య, దుపాకి కరుణాకర్, దుపాకి అనిల్‌కుమార్, పార్వతి ప్రేం, భరత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూమి పూజ



సంగెం : మండలంలోని గవిచర్ల ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్డి నిర్మాణానికి జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి శనివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దొనికెల రమా, ఉప సర్పంచ్ చెన్నూరి యాకయ్య, నాయకులు దొనికెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియామకం



పెంచాల సతీష్

దుగ్గొండి : మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ పెంచాల సతీష్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకయ్యారు. ఈమేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్నా శనివారం ఉత్తర్వులు వెలువరించారు.

నాన్న స్ఫూర్తితో..



మంత్రి హరీశ్ రావుతో డాక్టర్ జ్యోతి

నల్లబెల్లి : నాన్న స్ఫూర్తితో మెడికల్ ఆఫీసర్ అయ్యానని మండల కేంద్రానికి చెందిన ఉప్పునూతల లక్ష్మి–రవీందర్ దంపతులు కుమార్తె డాక్టర్ జ్యోతి తెలిపారు. పేద కుటుంబానికి చెందిన రవీందర్ ఆర్ఎంపీ వైద్యుడిగా పని చేస్తూ ప్రజలకు సేవలందించేవాడు. ఈనేపథ్యంలో కష్టాలను ఓర్చుకుని ఎంబీబీఎస్ పూర్తి చేసి, నెల్లికుదురు, పెద్దమ్మగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు హైదరాబాద్‌లోని కొండాపూర్ ఏరియా ఆస్పత్రిలో జ్యోతి వైద్య సేవలు అందించారు. శనివారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా ఖానాపురం మెడికల్ ఆఫీసర్‌గా నియామక పత్రాన్ని అందుకున్నారు.

బోరు పనులు ప్రారంభం

చెన్నారావుపేట : మండలంలోని కోనాపురం గ్రామంలో హెల్త్ సబ్‌సెంటర్, అక్కల్‌చెడలో శ్మశానవాటికలో ఎంపీటీసీ గుండాల మహేందర్, మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ గఫ్ఫార్ శనివారం బోరు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ తూటి పావని, రమేష్, కార్యదర్శి సత్యనారాయణ, కరెడ్ల రాజు, రాజుకుమార్, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

గణితంలో ప్రావీణ్యం సాధించాలి

పర్వతగిరి : విద్యార్థులు గణితంలో చక్కని ప్రావీణ్యాన్ని సంపాదించాలని ఆర్‌డీఎఫ్ పాఠశాల కరస్పాండెంట్ అశోకచారి అన్నారు. ఈ మేరకు మండలంలోని ఆర్‌డీఎఫ్ కల్లెడ పాఠశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సెమినార్లు, క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అసిస్టెంట్ హెచ్ఎం జి.మహేందర్, కో ఆర్డినేటర్‌లు అనిల్, రమేష్, చేరాలు, రాజు, గణిత ఉపాధ్యాయులు కుమార్, రమేష్, నగేష్, స్వాతి, సంపత్, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం



చెక్కు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

రాయపర్తి : పేదలకు సీఎంఆర్ఎఫ్ వరంగా మారిందని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని మైలారంలో ఎంపీపీ, జెడ్పీటీసీ శనివారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమంకోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లేతాకుల సుమతి, యాదవరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పూస మధు, గ్రామపార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల మాదవరెడ్డి, గూడెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు



రాయపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర సంబరాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు



సంగెం: 2023 ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

రాయపర్తి : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంబేడ్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం ఆంగ్ల సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఇన్‌చార్జ్ హెచ్ఎం రావుల భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాతకు వీడ్కోలు...కొత్తకు స్వాగతం

సంగెం : ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నూతన ఆంగ్ల సంవత్సర ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలు, కార్యాలయాల్లో కేక్‌లు కట్ చేసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాలలో 2023ఆకారంలో విద్యార్థులు కూర్చుని స్వాగతం పలికారు. యువకులు తమతోటి వారితో కలిసి విందులు, వినోదాలు చేసుకుని కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



చెన్నారావుపేట: కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్, జాగృతి హైస్కూల్‌లో శనివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అండెం కర్ణాకర్‌రెడ్డి, దేవీ, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో వ్యక్తిగత కార్యక్రమాలా?

పర్వతగిరి : రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కిన వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తన వ్యక్తిగత కార్యక్రమాలను ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించడం, ఆ కార్యక్రమానికి మండల అధికారులు హాజరై వంతపాడడం రాజ్యాంగ విలువలకు, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన అరూరి గట్టుమల్లు ఫౌండేషన్‌కి చెందిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించారని, దానికి మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఎం, తదితర అధికారులు హాజరు కావడం నిబంధనలను వ్యతిరేకించడమే అన్నారు. సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. పర్వతగిరి మండల కేంద్రంలోని రిజర్వాయర్‌లో మట్టిదందాను అభివృద్ధి ముసుగులో అధికార పార్టీ ఎమ్మెల్యే, వారి అనుచరులే నిర్వహిస్తున్నారని గతంలో ఈ మట్టి దందా విషయం మండల, జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా అధికార పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



సాయం అందజేస్తున్న గ్రామస్తులు

ఖానాపురం : మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి గ్రామస్తులందరూ కలిసి రూ.10వేలను బీజేపీ నాయకుడు రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన లక్ష్మి క్యాన్సర్‌తో బాధపడుతోంది. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్లడానికి డబ్బులు లేకపోవడంతో గ్రామస్తులు జమచేసిన డబ్బులను అందించారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలువడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుధాకర్‌రెడ్డి, కలకోటి సహదేవ్, పాపయ్య, శ్యామ్, లింగయ్య, కిరణ్, శ్రీను, రమేష్, కళ్యాణి, హైమా, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

విద్యా, ఉపాధి కోసం ఉద్యమించాలి



నర్సంపేట: అమరుల త్యాగాల స్ఫూర్తితో విద్యా, ఉపాధి కోసం ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివరాత్రి అనిల్ అధ్యక్షతన శనివారం పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రకాళి ప్రిన్సిపాల్ మనోహర్ పాల్గొని కేక్‌కట్ చేసి మాట్లాడారు. అనంతరం యార ప్రశాంత్ మాట్లాడుతూ.. 1970 డిసెంబర్ 27నుంచి 31వ తేదీల్లో కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం ప్రాంతంలో అధ్యయనం పోరాటం అనే నినాదంతో ఏర్పడి ప్రస్తుతం దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ విస్తరించిందని తెలిపారు. కార్యక్రమంలో కుమ్మరి మహేష్, కృష్ణ, సాయి, శ్రీనివాస్, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత జీవితాలతో చెలగాటం



నర్సంపేట రూరల్: పోలీసుల అదుపులో యూత్ కాంగ్రెస్ నాయకులు



నల్లబెల్లి: అరెస్టు చూపుతున్న పోలీసులు



వర్ధన్నపేటలో..



నెక్కొండ: పోలీసుల అదుపులో యూత్ కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట రూరల్ : యువత జీవితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్ అన్నారు. పోలీసు నియామకాల అవకతవకలపై రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి పిలుపు మేరకు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని పిలుపునివ్వడంతో శనివారం తెల్లవారుజామున కాంగ్రెస్ నాయకులను ముందుస్తు అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. అరెస్టు చేసిన వారిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంబి వంశీకృష్ణ, కోల చరణ్, రాజుగౌడ్, ములుకల మనీష్, బొంత రంజిత్, జన్ను మురళీ, గద్ద అఖిల్, నిమ్మలబోయిన శ్రీను, దేశి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : యూత్ కాంగ్రెస్ నాయకుల్ని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ ఆరోపించారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగ నోటిఫికేషన్‌లో జరిగిన తప్పులను సవరించాలని కోరుతూ.. తలపెట్టిన ప్రగతి భవన్ ముట్టడికి హైదరాబాద్‌కు తరలివెళ్తున్న మండల కాంగ్రెస్ యూత్ నాయకుల్ని శనివారం పోలీసులు అరెస్టు చేసి, స్టేషన్‌కు తీసుకవచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిజికల్ ఫిట్నెస్‌కి సంబంధం లేని పోస్ట్‌లైన కమ్యూనికేషన్, ఫైర్‌మెన్, సివిల్ విభాగంలో బెస్ట్ ఆఫ్ రెండు ఈవెంట్స్‌తోపాటు కానిస్టేబుళ్లు, ఎస్సైల సంబంధించి వేరువేరుగా ఈవెంట్లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత డిమాండ్ల మేరకు హైకోర్టు ఉత్తర్వులను పరిగణలోకి తీసుకొని, జరిగిన తప్పులను సరిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాంపెల్లి శ్రావన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ భిక్షపతి, నాయకులు బోడ ప్రవీణ్‌కుమార్, కోల నరేష్, కమల్ పాల్గొన్నారు.

పోలీస్ నియామకాల్లో అవకతవకలు సరికాదు

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో జరుగుతున్న అవకతవకలు సరికాదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్ అన్నారు. అవకవతలను నిరసిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులను శనివారం తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పోలీసుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిచారు. అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, నాయకులు మర్రి రాజు, కళ్లపల్లి చిరంజీవి, రాకేష్ తదితరులు ఉన్నారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : ప్రగతి భవన్ ముట్టడికి వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులను వర్ధన్నపేట పోలీసులు శనివారం ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మల్లెపాక సమ్మయ్య, కొండేటి బాలకృష్ణ, తాళ్లపెల్లి శ్రీనివాస్, అంబేద్కర్, స్వామి ఉన్నారు.

గీసుకొండ : మండలంలోని కాంగ్రెస్ నాయకులను శనివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంపీపీ బీమగాని సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు చాడ కొమురారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్, ఎంపీటీసీ కాగిత భిక్షపతి, కూస రమేశ్, జన్ను రమేశ్, నాగారపు స్వామి అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

సంగెం : ప్రగతి భవన్ ముట్టడి వెళ్లకుండా యూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. శనివారం తెల్లవారుజామునే యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆగపాటి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, గుండేటి శ్రీకర్‌లను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్టు

దుగ్గొండి : ప్రగతి భవన్ ముట్టడికి యూత్ కాంగ్రెస్ పిలుపునివ్వడంతో ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ వేముల ఇంద్రదేవ్, మండల యూత్ అధ్యక్షుడు నరిగె ప్రవీణ్, ఒలిగె నర్సింగరావు, జెట్టి ప్రశాంత్, ఎర్రల్ల కమలాకర్ ఉన్నారు.

రాయపర్తి : రాష్ట్రంలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్‌లో జరుగుతున్న అవకతవకలపై చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయినవారిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ మహమూద్, పీఏసీఎస్ డైరెక్టర్ కుంట రమేష్, టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్, కుంట రాజు, పీరని ప్రవీణ్, గారె బిక్షపతి, గుగులోతు విజయ్, కసరబోయిన రాజు, ఫెరోజ్‌ఖాన్, చేగొండ సాయి, రియాజ్, జమ్ముల శేఖర్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

అయ్యప్పస్వామిపై వ్యాఖ్యలు సరికాదు



వర్ధన్నపేట: పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న అయ్యప్పస్వాములు



నెక్కొండ: అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న స్వాములు

నర్సంపేట / నెక్కొండ /వర్ధన్నపేట/ ఖానాపురం/ పర్వతగిరి / సంగెం : ఇటీవల జరిగిన కొడంగల్ సభలో నాస్తిక సమాజం సంఘ సభ్యుడు బైరి నరేష్ అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించడాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం తీవ్రంగా ఖండించారు. అన్ని మతాల పట్ల సామరస్యంతో పాటు పరస్పర గౌరవాన్ని కలిగి ఉండాలని కోరారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆయా మండలాల్లోను అయ్యప్ప మాలాధారులు రాస్తారోకో, ధర్నాలు చేశారు. బైరి నరేష్‌ను అరెస్ట్ చేయాలన్నారు.



నర్సంపేట: అయ్యప్ప ఆలయం వద్ద రాస్తారోకో చేస్తున్న స్వాములు